**CHILD FRIENDLY MODEL QUESTION PAPER**

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - 1

## మాదిరి ప్రశ్నా పత్రము - భౌతిక శాస్త్రము

## తరగతి - 09

కాలం : 2 గం. 45 ని. పార్టు - A & B గరిష్ఠ మార్కులు : 40

---

**సూచనలు** :

1. ఈ ప్రశ్న పత్రంలో పార్టు - A, పార్టు - B విభాగాలు ఉంటాయి.
2. పార్టు - A మూడు సెక్షన్‌లుగా ఉంటుంది. పార్టు - B ఒక సెక్షన్‌గా ఉంటుంది.
3. పార్టు - A నందలి ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రం లోనూ, పార్టు - B నందలి ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రం లోనూ వ్రాయాలి.
4. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి. వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.
5. మొదటి 15 ని. ప్రశ్న పత్రాన్ని చదవడానికి మరియు తరువాత 2 గం. 30 ని. సమాధానములు వ్రాయడానికి కేటాయించాలి.

---

కాలం : 2 గం. పార్టు - A గరిష్ఠ మార్కులు : 30

### SECTION – I

THINK BETTER ignitephysics.weebly.com

**సూచనలు** :

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు సమాధానమును ఒకటి లేదా రెండు వాక్యాలలో వ్రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 4 × 1 = 4 మార్కులు

1. ఉపాధ్యాయుడు అడిగిన ఒక ప్రశ్నకు సరియైన సమాధానంగా తేజస్విని 'న్యూటన్' అని తెల్పినది. అయితే ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నను మీరు ఊహించగలరా ? తెల్పండి.

2. వాలు తలంపై బంతి చలనమును పరిశీలించు ప్రయోగం నందు వాలుతలం పై నుండి నేలను చేరడానికి బంతికి పట్టిన సమయాన్ని లెక్కించవలెను. ఇందుకోసం ఏ రకమైన గడియారాన్ని మీరు ఉపయోగిస్తారు ?

3. ఈ దిగువ సమాచారాన్ని పరిశీలించండి.

   మంచు ద్రవీభవన స్థానం 0 °C. నీటి భాష్పీభవన స్థానం 100 °C. వేడి చేస్తే మంచు కరిగి నీరు అవుతుంది. నీరు, వేడి చేయడం వల్ల నీటి ఆవిరిగా మారుతుంది.

   ఈ దిగువ ప్రశ్నకు సమాధానమును వ్రాయండి.

   (i) ఏయే ఉష్ణోగ్రతల మధ్య నీరు ద్రవ రూపంలో ఉంటుంది ?

4. నిత్య జీవితంలో మీరు గమనించిన ఏవైనా రెండు అవలంబనాల (సస్పెన్షన్స్) పేర్లను తెలియజేయండి.



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

## SECTION – II

**సూచనలు** : 1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.

2. ప్రతి ప్రశ్నకు సమాధానమును కనీసం రెండు వాక్యాలలో వ్రాయండి.

3. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 5 × 2 = 10 మార్కులు

5. ఋణ త్వరణంతో ప్రయాణించే నాలుగు వస్తువులకు ఉదాహరణలు ఇవ్వండి.

6. ఈ దిగువ పేరాను చదవండి.

పదార్థం ఘన, ద్రవ మరియు వాయు స్థితులలో ఉంటుంది. వేడి చేయడం వల్ల పదార్థం స్థితి మార్పు చెందుతుంది. స్థితి మార్పు మీద ఉష్ణోగ్రత మరియు పీడనములు ప్రభావితం చూపుతాయి.

పై పేరా నందలి అంశాల మీద ఒక క్విజ్ నిర్వహిస్తే అందులో అడుగడానికి వీలైన రెండు ప్రశ్నలను తయారు చేయండి.

7. ప్రక్కన ఇవ్వబడిన గ్రాఫ్ ను పరిశీలించండి.




దిగువ ప్రశ్నలకు సమాధానాలను వ్రాయండి.

(i) గ్రాఫ్ ఏయే అంశాల మధ్య సంబంధాన్ని తెలియజేస్తుంది ?

(ii) గ్రాఫ్ నుండి, కాలం పెరిగే కొలది వేగం పెరుగుతుందని చెప్పవచ్చునా?

8. ఈ దిగువ చిత్రమును పరిశీలించండి.

| | | |
|---|---|---|
| పదార్థం | శుద్ధ పదార్థం | మూలకాలు |
| | | సమ్మేళనాలు |
| | మిశ్రమం | సజాతీయ మిశ్రమాలు |
| | | విజాతీయ మిశ్రమాలు |

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

ఈ దిగువ ప్రశ్నలకు సమాధానమును వ్రాయండి.

(i) శుద్ధ పదార్థములలో రకములను తెల్పండి.

(ii) ఇనుము ఒక మూలకం. రాగి ఒక మూలకం. ఇనుప రజను, రాగి రజనును కలిపితే అది ఏ రకం మిశ్రమం అగును?

9. నిత్య జీవితంలో న్యూటన్ మూడవ గమన నియమమును ఏ సందర్భాలలో ఉపయోగిస్తామో నాలుగు సందర్భాలను పేర్కొనండి.



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

## SECTION – III

**సూచనలు** : 1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.

2. ప్రతి ప్రశ్నకు సమాధానమును కనీసం నాలుగు వాక్యాలలో వ్రాయండి.

3. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు $4 \times 4 = 16$ మార్కులు

10. సదిశ రాశులు మరియు అదిశ రాశులను గురించి వ్రాయండి. ఈ దిగువ వాటిని సదిశ రాశులు మరియు అదిశ రాశులుగా వర్గీకరించండి.

(i) వడి (ii) వేగం

(iii) స్థానభ్రంశం (iv) దూరం

**( OR )**

ఈ దిగువ సమస్యలను సాధించండి.

(i) 2 మీ/సె. వేగంతో ప్రయాణిస్తున్న 6 కిలోగ్రాముల ద్రవ్యరాశి గల బంతి యొక్క ద్రవ్యవేగాన్ని లెక్కించండి.

(ii) కొంత బలం ప్రయోగించడం వల్ల 20 కిలోగ్రాముల ద్రవ్యరాశీ గల వస్తువులో 3 మీ/సె$^2$. త్వరణం కలిగించబడినది. అయితే ప్రయోగింపబడిన బలం ఎంత ?

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

11. ఈ దిగువ ఇవ్వబడిన వాక్యాలు సత్యమా ? లేదా అసత్యమా? తెల్పండి. మీ సమాధానాన్ని సమర్థిస్తూ ప్రతి దానికి ఒక ఉదాహరణ వ్రాయండి.

(i) ద్రవాలకు నిర్దిష్ట ఆకారం లేదు.

(ii) వాయువులు వ్యాపనం చెందుతాయి.

(iii) కాచిన టీ నుండి పొడిని మరియు టీ పానీయాన్ని వేరు చేయుటకు గరాటును వాడతారు.

(iv) 100$^o$C వద్దకు మరిగినపుడు మాత్రమే నీరు ఆవిరి అవుతుంది.

**( OR )**

ఈ క్రింది పట్టికను పూర్తిచేయండి.

| పదార్థం | విక్షేపణ యానకం | విక్షేపిత ప్రావస్థ |
|---|---|---|
| పొగ మంచు | వాయువు | ద్రవం |
| పొగ | | |
| ఎమల్షన్ | | |
| జెల్ | | |
| స్పాంజి | | |



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

12. న్యూటన్ మూడవ గమన నియమాన్ని పరిశీలించి చూచుటకు మీరు నిర్వహించిన ఏదైనా కృత్యాన్ని గానీ ప్రయోగాన్ని గానీ వివరించండి.

( OR )

సామాగ్రి : చిన్న ప్లేటు, పెద్ద ప్లేట్లు-2, స్పిరిట్, కొలజాడీ

పైన తెలియజేయబడిన సామాగ్రిని ఉపయోగించి మీ ప్రయోగశాలలో ఈ దిగువ కృత్యాలను ఏ విధంగా నిర్వహిస్తారో వివరించండి.

(i) ఇగురుట పదార్థ ఉపరితల వైశాల్యం మీద ఆధారపడి ఉంటుందని నిరూపించుట.

(ii) ఇగురుట ఉష్ణోగ్రత పై ఆధారపడి ఉంటుందని నిరూపించుట.

13. ఈ దిగువ పట్టికలో ఇవ్వబడిన దత్తాంశం ఆధారంగా వేగం - కాలం ల మధ్య గ్రాఫ్ ను గీయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| దూరం (d) | 100 m | 200 m | 360 m | 480 m | 500 m |
| కాలం (t) | 10 sec | 20 sec | 30 sec | 40 sec | 50 sec |
| వేగం ( $v = \frac{d}{t}$ ) | | | 12 m/s | | |

( OR )

వేర్పాటు గరాటు యొక్క చక్కని పటాన్ని గీచి భాగాలను గుర్తించండి.

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

## సంగ్రహణాత్మక మూల్యాంకనం - 1

## మాదిరి ప్రశ్నా పత్రము - భౌతిక శాస్త్రము

## తరగతి - 09

| | | |
|---|---|---|
| కాలం : 2 గం. 45 ని. | పార్టు - A & B | గరిష్ట మార్కులు : 40 |
| కాలం : 30 ని. | పార్టు - B | గరిష్ట మార్కులు : 10 |

---

**సూచనలు** :

1. పార్టు - B నందలి అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు సంబంధించిన జవాబును సూచించు ఆంగ్ల పెద్ద అక్షరమును ప్రక్కన ఇవ్వబడిన బ్రాకెట్లలో వ్రాయాలి.
3. కొట్టి వేతలకు, దిద్దు బాట్లకు మార్కులు ఇవ్వబడవు.
4. అన్ని ప్రశ్నలకు మార్కులు సమానము

---

### SECTION – IV

**సూచనలు** :

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు $\qquad 20 \times \frac{1}{2} = 10$ మార్కులు

**14.** ఎల్.పి.జి. యొక్క పూర్తి రూపము [ ]

**A.** లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ **B.** లోకల్ పెట్రోలియం గ్యాస్

**C.** లీటర్ పెట్రోలియం గ్యాస్ **D.** లిక్విఫైడ్ ఫినాయిల్ గ్యాస్

**15.** ఉష్ణోగ్రతలో మార్పు లేకుండా ఒక పదార్థం ద్రవ స్థితి నుండి వాయు స్థితికి మారడానికి అందించవలసిన ఉష్ణం [ ]

**A.** ద్రవీభవన గుప్తోష్ణం **B.** భాష్పీభవన గుప్తోష్ణం

**C.** విశిష్టోష్ణం **D.** A లేదా B

**16.** పదార్థాలు (i) సాంబ్రాణి

(ii) కర్పూరం

(iii) కలరా ఉండలు

(iv) మంచు

పై వానిలో ఉత్పతనం చెందే పదార్థాలను గుర్తించండి. [ ]

**A.** (i), (ii) **B.** (i), (ii), (iv)

**C.** (ii), (iv) **D.** (i), (ii), (iii)




NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com



IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

17.ఏదైనా ఒక వస్తువు "t" సెకన్ల కాలంలో ప్రయాణించిన దూరానికి సూత్రము [ ]

**A.** $V = U + at$ **B.** $V^2 - U^2 = 2aS$

**C.** $S = Ut + \frac{1}{2}at^2$ **D.** ఏదీ కాదు

**18.** ఒక కారు A నుండి B కి పటములో చూపిన విధంగా ప్రయాణిస్తే దాని స్థాన భ్రంశం ఎంత ఉండవచ్చు? [ ]

**A.** 6

**B.** 5

**C.** 9

**D.** 12




**19.** 50 మీ. పొడవు గల రైలు , స్థిర వడి 10 మీ/సె తో ప్రయాణిస్తుంది. అయితే ఆ రైలు ఒక కరెంటు స్తంభాన్ని దాటుటకు పట్టు సమయాలను లెక్కించండి. (సెకన్లలో) [ ]

**A.** 5 **B.** 8

**C.** 20 **D.** 25

**20.** ఫలిత బలం శూన్యం అయితే,............................... [ ]

**A.** త్వరణీకృత గమనం **B.** వేగంలో మార్పు

**C.** దిశలో మార్పు **D.** సమతా స్థితిలో ఉన్నట్లు

**21.** 8 Kg మరియు 18 Kg ద్రవ్యరాశులు గల రెండు వస్తువులలో దేనికి జడత్వం అధికంగా ఉంటుంది? [ ]

IGNITE PHYSICS * THINK BETTER
ignitephysics.weebly.com

**A.** 8 Kg ద్రవ్యరాశి గల వస్తువుకు

**B.** 18 Kg ద్రవ్యరాశి గల వస్తువుకు

**C.** రెండు వస్తువులకు జడత్వం సమానంగా ఉంటుంది

**D.** ఖచ్చితంగా చెప్పలేము

**22.** తన్యత ఎల్లప్పుడూ .................. దిశలో ఉంటుంది. [ ]

**A.** స్థిర బిందువు వైపు **B.** క్రింది దిశలో

**C.** పై దిశలో **D.** చలనానికి వ్యతిరేక దిశలో

**23.** సిరా నందలి అణుఘటకాలను వేరు చేయుటకు ఉపయోగించు పద్ధతి [ ]

**A.** ఉత్పతనం చెందించుట **B.** అంశీక స్వేదనం

**C.** క్రొమాటోగ్రఫీ **D.** వడపోత



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

24. ఉత్పతనం చేందించడం ద్వారా ఈ క్రింది మిశ్రమాన్ని వాని అణుఘటకాలుగా వేరు చేస్తారు [ ]

A. కాపర్ మరియు సల్ఫర్ ల మిశ్రమం

B. సోడియం క్లోరైడ్ మరియు అమ్మోనియం క్లోరైడ్

C. కర్పూరం మరియు నీరు

D. నీరు మరియు ఉప్పు

25. ధర్మాలు (i) ద్రావిత స్వభావం

(ii) ద్రావణి స్వభావం

(iii) ఉష్ణోగ్రత

ద్రావణీయత ఆధారపడే అంశాలు [ ]

A. (i), (ii) B. (i), (iii)

C. (ii), (iii) D. పైవన్నీ

26. ఒక కణం స్థిర వేగంతో ప్రయాణిస్తుంది. అనగా ................ [ ]

A. కణం వేగం శూన్యం B. కణం త్వరణం శూన్యం

C. కణం వేగం స్థిరంగా పెరుగుతుంది D. కణం వేగం స్థిరంగా తగ్గుతుంది

27. P : నీరు, కిరోసిన్ ల మిశ్రమాన్ని వేరు చేయుటకు సాధారణంగా అంశీక స్వేదన పద్ధతిని ఉపయోగిస్తారు.

Q : నీరు మరియు కిరోసిన్‌లు మిశ్రణీయ ద్రవాలు

సరియైన దానిని ఎంపిక చేయుము : [ ]

A. P సత్యము , Q సత్యము
P కి Q సరియైన వివరణ అవుతుంది

B. P సత్యము , Q సత్యము
P కి Q సరియైన వివరణ కాదు

C. P సత్యము , Q అసత్యము

D. P అసత్యము , Q అసత్యము

28. ఒక బీకరులో 200 మి.లీ. ల నీటిని తీసుకుని అందులో 5 గ్రా. ల చక్కెరను వేసి కరిగించాము. అనుకొనుము.

ఈ కృత్యం ద్వారా ఏ అంశాలను గమనించవచ్చును? [ ]

A. ద్రవాలు సులభంగా వ్యాపనం చెందుతాయి.

B. ద్రవాల సంపీడ్యత ధర్మం.

C. ద్రవాలలో అణువుల మధ్య ఖాళీ స్థలం ఉంటుంది.

D. ద్రవాల అణువులు ఋజుమార్గంలో చలిస్తూ ఉంటాయి.



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

**29.** క్యారం బోర్డ్ నందలి కాయిన్ల కుప్పను స్ట్రైకర్ తో కొట్టినపుడు , కుప్ప యొక్క అడుగు భాగాన ఉన్న ఒకే ఒక కాయిన్ ముందుకు వెళుతుంది. మిగిలిన కాయిన్స్ అదే స్థానంలో ఉంటాయి. ఈ సందర్భంలో మిగిలిన కుప్ప యొక్క ఏ ధర్మం గురించి అవగాహన కలుగుతుంది. [ ]

**A.** ద్రవ్య వేగం

**B.** నిశ్చల జడత్వం

**C.** గమన జడత్వం

**D.** స్థితిస్థాపకత

**30.** ఈ పట్టికను పరిశీలించండి.

| ధర్మం | ఘన పదార్థం | ద్రవ పదార్థం | వాయు పదార్థం |
|---|---|---|---|
| ఆకారం | √ | × | × |
| పరిమాణం | √ | √ | × |

నిర్దిష్ట ఆకారం ఉండి పరిమాణం లేని పదార్థాన్ని గుర్తించండి. [ ]

**A.** ఘన పదార్థం **B.** ద్రవ పదార్థం

**C.** వాయు పదార్థం **D.** పైవేవీ కాదు

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com

**31.** 1 కిలోగ్రాం ద్రవ్యరాశి గల వస్తువులో 1 మీ/సె$^2$ త్వరణాన్ని కలుగజేసే బలం పరిమాణం 1 న్యూటన్. అయితే 1 న్యూటన్. = ……………………… [ ]

**A.** 1 Kg. m/s$^2$ **B.** 1 Kg. m/s

**C.** 1 gm.cm/s$^2$ **D.** 1 gm.cm/s

**32.** ఒక వివాహానికి మీరు మీ మిత్రునితో వెళ్లారు. అక్కడ అడుగు పెట్టగానే మంచి సాంబారు తయారు చేస్తున్నట్టున్నారు వంటలలో, సువాసన వస్తుంది అన్నారు. అతను ఆ అనుభూతి చెందడానికి కారణమయిన పదార్థ ధర్మం [ ]

**A.** సంపీడ్యత **B.** ఘనపరిమాణం

**C.** వ్యాపనం **D.** సాంద్రత

**33.** ఇంటిలో బట్టలు ఉతికిన తర్వాత వాటిని ఆరవేస్తాము. అపుడు అవి తేమను కోల్పోతాయి. ఇందులో ఇమిడి ఉన్న ప్రక్రియ [ ]

**A.** భాష్పీభవనం **B.** మరగడం

**C.** ద్రవీభవనం **D.** సాంద్రీకరణం



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

# CLASS – IX

# SUMMATIVE ASSESSMENT - 1

# MODEL QUESTION PAPER

# GENERAL SCIENCE PAPER – 1

# (PHYSICAL SCIENCE)

## ACADEMIC STANDARD WISE WEIGHTAGE TABLE

| Academic Standard | % of Weightage | Marks allotted |
|---|---|---|
| AS-1 | 40% | 16 |
| AS-2 | 10% | 04 |
| AS-3 | 15% | 06 |
| AS-4 | 15% | 06 |
| AS-5 | 10% | 04 |
| AS-6 | 10% | 04 |
| **TOTAL :** | **100%** | **40** |

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

## QUESTION WISE WEIGHTAGE TABLE

| Type of Question | Number of Questions | Marks allotted |
|---|---|---|
| Essay Type Questions | 04 | 16 |
| Short Answer Questions | 05 | 10 |
| Very Short Answer Questions | 04 | 04 |
| Multiple Choice Questions | 20 | 10 |
| **TOTAL :** | **33** | **40** |

CHILD FRIENDLY MODEL QUESTION PAPER

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

# CHAPTER WISE WEIGHTAGE TABLE

| Name of the Chapter | ETQ | SAQ | VSAQ | MCQ | Marks Allotted (Maximum) |
|---|---|---|---|---|---|
| 1. Matter around us | $_{11}$**01**$^{AS-1}$<br>(*$_{3M}$)<br>$_{12}$**01**$^{AS-3}$ | $_{06}$**01**$^{AS-2}$ | $_{03}$**01**$^{AS-4}$ | $_{14,15,16}$**03**$^{AS-1}$<br>$_{28}$**01**$^{AS-3}$<br>$_{30}$**01**$^{AS-4}$<br>$_{32}$**01**$^{AS-6}$ | **13** |
| 2. Motion | $_{10}$**01**$^{AS-1}$<br>$_{13}$**01**$^{AS-5}$ | $_{05}$**01**$^{AS-1}$<br>$_{07}$**01**$^{AS-4}$ | $_{02}$**01**$^{AS-3}$ | $_{17,18,19}$**03**$^{AS-1}$<br>$_{26}$**01**$^{AS-2}$<br>$_{33}$**01**$^{AS-6}$ | **15 $\frac{1}{2}$** |
| 3. Laws of motion | $_{10}$**01**$^{AS-1}$<br>$_{12}$**01**$^{AS-3}$ | $_{09}$**01**$^{AS-6}$ | $_{01}$**01**$^{AS-2}$ | $_{20,21,22}$**03**$^{AS-1}$<br>$_{29}$**01**$^{AS-3}$<br>$_{31}$**01**$^{AS-6}$ | **13 $\frac{1}{2}$** |
| 4. Is matter pure? | $_{11}$**01**$^{AS-1}$<br>$_{11}$**01**$^{AS-1}$<br>(*$_{1M}$)<br>$_{13}$**01**$^{AS-5}$ | $_{08}$**01**$^{AS-4}$ | $_{04}$**01**$^{AS-6}$ | $_{23,24,25}$**03**$^{AS-1}$<br>$_{27}$**01**$^{AS-2}$ | **14** |
| **TOTAL :** | **04** | **05** | **04** | **20** | |

IGNITE PHYSICS
THINK BETTER
ignitephysics.weebly.com

$_{\text{Question Number}}$ **Number of Questions** $^{\text{Academic Standard}}$



**NAGA MURTHY- 9441786635**
**Contact at : nagamurthysir@gmail.com**
**Visit at : ignitephysics.weebly.com**

# BLUE PRINT

| Academic Standard | ETQ | SAQ | VSAQ | MCQ | Total Questions |
|---|---|---|---|---|---|
| AS-1 | $_{10}$**01**$^{P/P}$<br>$_{11}$**01**$^{C/C}$ | $_{05}$**01**$^{P}$ | * | $_{17,18,19,20,21,22}$**06**$^{P}$<br>$_{14,15,16,23,24,25}$**06**$^{C}$ | **17** |
| $_{30}$**01**$^{P}$<br>$_{31}$**01**$^{C}$ | $_{30}$**01**$^{P}$<br>$_{31}$**01**$^{C}$ | $_{30}$**01**$^{P}$<br>$_{31}$**01**$^{C}$ | $_{30}$**01**$^{P}$<br>$_{31}$**01**$^{C}$ | $_{26}$**01**$^{P}$<br>$_{27}$**01**$^{C}$ | **04** |
| AS-3 | $_{12}$**01**$^{P/C}$ | * | $_{02}$**01**$^{P}$ | $_{28}$**01**$^{C}$<br>$_{29}$**01**$^{P}$ | **04** |
| AS-4 | * | $_{07}$**01**$^{P}$<br>$_{08}$**01**$^{C}$ | $_{03}$**01**$^{P}$ | $_{30}$**01**$^{C}$<br>$_{31}$**01**$^{P}$ | **05** |
| AS-5 | $_{13}$**01**$^{P/C}$ | * | * | * | **01** |
| AS-6 | * | $_{09}$**01**$^{P}$ | $_{04}$**01**$^{C}$ | $_{32}$**01**$^{P}$<br>$_{33}$**01**$^{C}$ | **04** |
| **TOTAL :** | **04** | **05** | **04** | **20** | **33** |

$_{\text{Question Number}}$**Number of Questions**$^{\text{Physics/Chemistry}}$

ignitephysics.weebly.com



NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

# : మనవి :

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ మేథావి వర్గం వారు కారు. మనస్తత్వ శాస్త్రము గురించి విద్యాలోకానికి తెలియనిది కాదు. ఒక సాధారణ తరగతి గదిలో మేథావి వర్గం అనబడేవారు పది శాతమునకు మించి ఉండరు. మిగిలిన వారిలో తెలివిగలవారు, సాధారణమైన వారు, చదువులో వెనుకబాటు గలవారు ఉంటారని మన అందరికీ తెలుసు. అలా ఉంటేనే అది సాధారణ తరగతి గది. అలా లేకుండా ప్రస్తుత పోకడలను అనుసరించి తరగతిలో అందరికీ 90% మార్కులు పైబడి రావాలంటే అది అసాధారణ తరగతి అవుతుందే తప్ప సాధారణం కాదు. కామన్ గా వివిధ రకాల సామర్థ్యాలు గల విద్యార్థులకు నిర్వహించే ఎగ్జామ్ ప్రశ్న పత్రం విద్యార్థుల యొక్క ఇంటలిజెన్స్ ను పరిశోధించేదిగా ఉండకూడదు. వారిలో సామర్థ్యాలను అంచనా వేసేదిగా మాత్రమే ఉండాలి.

కానీ ప్రస్తుతం తయారు చేయబడుతున్న ప్రశ్న పత్రాలు తయారు చేస్తున్న వ్యక్తుల ప్రతిభను చాటి చెప్పేవిగా ఉంటున్నాయే తప్ప విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా ఉండడం లేదు. నేరుగా ప్రశ్నను ఇస్తే లేదా సుభంగా ప్రశ్నను ఇస్తే విద్యార్థి ఎక్కడ సమాధానం వ్రాసేస్తాడో అన్న భావనతో అర్థం లేకుండా మార్చడం, సందిగ్ధంగా ప్రశ్నలను ఇవ్వడం జరుగుతున్నదని భావించబడుతున్నది. రాష్ట్ర స్థాయిలో లక్షల సంఖ్యలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చూడడానికి వీలైన ప్రశ్న పత్రాన్ని తప్పులతోటి, ముద్రణ దోషాలతోటి ముద్రిస్తూ ఉండడాన్ని ఏమనుకోవాలి ? గతంలో ప్రశ్న పత్రం తయారీలో సులభ, మధ్యస్త, కఠిన ప్రశ్నల భారత్వ పట్టిక ఉండేది. దానిని ఎందుకు తొలగించినారో మరి !

పాఠ్య పుస్తకాలే కాదు, విద్యార్థి వ్రాయబోయే ప్రశ్న పత్రం కూడా విద్యార్థి నేస్తంగా ఉండాలి. అందమైన పాఠ్య పుస్తకం చదివినపుడు మాత్రమే ఆనందం పొంది ఎగ్జామ్ ను ఎదుర్కొనేటపుడు సునామీలో తలమునకలైనట్లుగా విద్యార్థికి పరిస్థితిని కల్పించరాదు. ప్రశ్నలకు సమాధానాలు వ్రాసేటపుడు కూడా విద్యార్థి ఆనందంగా వ్రాయగలిగేలా ప్రశ్నలను ఇచ్చినపుడు మాత్రమే విద్యావ్యవస్థ విద్యార్థి నేస్తం అవుతుంది తప్ప మరోమాట కాదు.

ఇందులో భాగంగా నేను ఈ **చైల్డ్ ఫ్రెండ్లీ మోడల్ క్వశ్చన్ పేపర్** ను తయారు చేశాను. ప్రశ్న పత్రం ఈ విధంగా ఉంటే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ ప్రశ్న పత్రం బట్టీ విధానాన్ని ప్రోత్సహించదు. అలాగని అతి సులువైన ప్రశ్నలు ఇవ్వలేదు. విద్యార్థికి తగిన సూచనను ఇస్తూ ఆలోచించి తన అనుభవాన్ని గుర్తుకు తెచ్చుకుని వ్రాసే విధంగా ఇవ్వబడినాయి ప్రశ్నలు.

ఇందులో కూడా తప్పులు మరియు ఒప్పులు ఉండవచ్చు. ఈ ప్రశ్న పత్రం పై మీ అభిప్రాయాలను మరియు విమర్శలను నిర్మొహమాటంగా నాకు తెలియజేయగలరు.

ధన్యవాదములు

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com